# నాగార్జున పై ఎందుకు ద్వేషం- నాగేశ్వర రావు ఆక్రోశం!

ఈ సినిమా రంగంలో కొందరు పని గట్టుకుని దుష్ప్రచారాలు సాగిస్తుంటారు. నిక్షేపంగా ఉన్న ఓ తార హఠాత్తుగా మరణించిందని పుకారు లేవదీస్తారు. ఆ తర్వాత ఆ తార తాను చావలేదని ఒక ప్రకటన ఇచ్చుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఫ్లాప్ అయిన చిత్రం సూపర్ హిట్ అయిందని ఒక వర్గం మొప్పుకోసం ప్రాకులాడే పని లేని పుల్లయ్యలు ఉన్నారు. బాగా ఆడుతూన్న చిత్రం ఫ్లాప్ అయిందని పుకార్లు వ్యాపింప చేసే శకునపక్షులు ఇదివరకు మద్రాసులో ఉండేవారు; ఇప్పుడు హైద్రాబాద్‌లో కూడా తయారయ్యారు. ఇలా విరుద్ధంగా ప్రచారం సాగించినందుకు ఈ కిరాయిదారులకు ఏదో ప్రయోజనం ఉంటుందని ఎవరికైనా ఇట్టే అవగతమవుతుంది. ముఖ్యంగా ఇతర భాషా దర్శకులు రూపొందించిన చిత్రాలకైతే ఈ దుష్ప్రచారం మరింత ఉధృతంగా ఉంటుంది. ఫాజిల్ దర్శకత్వం వహించిన "కిల్లర్" చిత్రం విషయంలో ఇదే జరిగింది. అందుకే నాగార్జున విషయంలో ఎప్పుడూ పెదవి విప్పని అక్కినేని నాగేశ్వరరావు "కిల్లర్" చిత్రం ప్లాటినమ్ డిస్క్ ప్రదానోత్సవ సభకు ప్రత్యేక అతిధిగా విచ్చేసినప్పుడు కాస్త ఆవేశంతో విరుచుకుపడ్డారు "మూడు వారాలకు కోటి ఇరవై రెండు లక్షల పేరు తెచ్చిన ఈ చిత్రం పై దుష్ప్రచారం ఏమిటి! ఫాజిల్‌ని డైరక్టర్‌గా పెట్టుకోమని నాగార్జున సిఫారస్ చేశాడా? ఒక భాష తార ఇతర భాషా చిత్రాలలో నటించడం లేదా ? అసలు నాగార్జున ఎవరికి ఏం అన్యాయం చేశాడని ఇంత బాడ్ పబ్లిసిటీ ? ఇది దారుణం " అన్నారాయన. కాని, ఎవరెంత, గొంతు చించుకున్నా ఈ విచిత్ర రంగంలో ఇలాంటి అన్యాయాలు జరుగుతూనే ఉంటాయి. ఈ విషయం నాగేశ్వర రావుకి తెలియనిది కాదు.

## జంబలకడి పంబ

అర్థంకాకపోయినా ఫరవాలేదు- ఇది నరేష్ నటించే శ్రీ బాలాజీ క్రియేషన్స్ చిత్రం పేరు. ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకుడు. కోటశ్రీనివాస రావు, బ్రహ్మానందం, రాళ్ళపల్లి, మహర్షి రాఘవ, బాబూ మోహన్, అలీ, చిదంబరం, శ్రీ లక్ష్మి, జానకి, శ్రీలత, జయలలిత, రాణి ఇతర పాత్రధారులు.

## నెల్లూరీయుని చిత్రంలో భానుమతి

నెల్లూరీయుడు ఎ.ఎం. రత్నం స్వీయ దర్శకత్వంలో నిర్మించే

కొరవ 9 పేజిలో

# బాబాయ్ హోటల్లో కష్టమర్లెవరో తెలుసా?

ఎప్పుడూ తెర వెనుక ఉండే డైరక్టర్ కె. రాఘవేంద్రరావు తెర మీద కనిపించ నున్నాడంటే ఆశ్చర్యంగా ఉంటుంది కదూ ? జంధ్యాల దర్శకత్వంలో కె. ఎస్. రామారావు నిర్మించే "బాబాయ్ హోటల్" లో టిఫిన్ చేయడానికి వచ్చిన వారిలో కె. రాఘవేంద్రరావుతో పాటు, చిరంజీవి, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం కూడా కనిపించడం విశేషమే మరి.

## రౌడీ ఇన్‌స్పెక్టర్

బాలకృష్ణ, విజయశాంతి, హరీష్, జగ్గయ్య, నూతన్ ప్రసాద్, కోట శ్రీనివాస రావు, బ్రహ్మానందం సాయి కుమార్, అరుణ్‌కుమార్, రామరాజా, శ్రీహరి, పరుచూరి రవి, మోహన్‌రాజ్, శివన్‌రాజ్, రాళీ, నిర్మల, కిన్నెర, అన్నపూర్ణ, మధురిమ, పాకీజా నటించే విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ పై చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, ఆంజనేయ పుష్పానంద్; మాటలు, పరుచూరి బ్రదర్స్; సంగీతం బప్పీలహరి; నిర్మాత, బి. త్రివిక్రమరావు. దర్శకత్వం, బి.గోపాల్.

## పోలీస్ బ్రదర్స్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ 21 వ చిత్రానికి పై పేరు పెట్టారు. వినోద్‌కుమార్, చరణ్‌రాజ్, రోజా, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, దేవన్, జ్యోతి, కృష్ణవేణి, అట్లూరి పుండరీకాక్షయ్య, రచయిత పరుచూరి వెంకటేశ్వర రావు, మనోరమ, ఢిల్లీ గణేశ్ పాత్రధారులు. నిర్మాత ఎ.వి. సుబ్బారావు. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం. ఎ. మోహన గాంధీ.

## చిల్లర మొగుడు - అల్లరి కొడుకు

రేలంగి నరసింహారావు మార్కు చిత్రానికి పై పేరు లాంటిదే తోస్తుంది ఎవరికైనా. వల్లభనేని నరసింహారావు సమర్పించే శ్రీ సాయికృష్ణ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో చంద్రమోహన్ జయసుధ నాయికా నాయకులు.

# నిర్మాతలు మారితే ప్రేక్షకుల రుచులూ మారుతాయి!

ప్రజల పై విశేషమైన ప్రభావాన్ని చూపే ప్రచార మధ్యమం ఎంత బాధ్యతాయుతంగా ఉండాలో - ఆనాడే ప్రబోధాత్మక చిత్రాల ద్వారా నిరూపించారు. కె. వి. హెచ్. ఎం. రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం, బి. ఎన్. రెడ్డి, వై. వి. రావు ప్రభృతులు. సాంఘిక సమస్యలను కథావస్తువులుగా తీసుకుని వారు నిర్మించిన చిత్రాలను ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఆ చిత్రాలలో ఇప్పటిలాగా చవకబారు ప్రేమ ఘట్టాలు మచ్చుకు కూడా లేవు. హింస, అశ్లీలం, ద్వంద్వార్థ సంభాషణలు లేకపోయినా ఆ నాటి చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి ! కాని, ఈనాడో ... సినిమా ఎలా తీసినా ఫర్వాలేదనే ధీమా లో పడిపోయారు నిర్మాతలు. అందుకే కథ, వగైరాల గురించి నిర్లక్ష్యం వహిస్తున్నారు. వైవిధ్యం లేకపోయినా తమ అభిమాన తార ఉంటే చాలని తృప్తి పడుతున్నారు కొందరు అభిమాన సంఘాల వారు. ఆ ధైర్యంతో హీరోలను బట్టి కథలను, సినిమా పేర్లను ఎంపిక చేస్తున్నారు దర్శక

కొరవ 9 పేజిలో




# అభినందనలు

దక్షిణభారత దేశంలో ప్రముఖ డైస్& కెమికల్స్ వాణిజ్యవేత్త, ఉన్నత వ్యాపారవిలువలకు అగ్రగామి, సర్వతో ముఖ ప్రజ్ఞాశాలి, అభ్యుదయ ఆశయాలకు ఆలవాలం

* 'Pride of Asia' Award at Singapore on 11-1-92
* 'Glory of India' International Award at Washington, USA on 18-9-91
* 'Vijayasree' Award at Madras on 1-12-90

ఉత్తమ అవార్డుల గ్రహీత
మా శ్రేయోభిలాషి,, గౌరవనీయులు

## శ్రీ ఏనుగ సీతారామరెడ్డి గారు
(ES REDDY)

ఇంకనూ ఎన్నో అవార్డులు పొందవలెననీ, ప్రజాసేవ చేయవలెనని ఆకాంక్షిస్తూ మా హృదయ పూర్వక శుభాభినందనలు అర్పిస్తున్నాను.

కాటంరెడ్డి గోపాలకృష్ణారెడ్డి
మద్రాసు ఇండస్ట్రియల్ కెమికెల్ ఏజెన్సీస్
No.4, Second Lane Beach,
మద్రాసు - 600 001.




### బొమ్మల వివరం

(9 తేది రాత్రి ఎసి స్టేడియంలో జరిగిన మాగుంట సుబ్బరామిరెడ్డి తనయుడు విజయ్, సరితల వివాహ మహోత్సవాన్ని అక్షరాలతో వర్ణించడం అసాధ్యం; చిత్రాలలో చూపించడమే సముచితం నంబర్ల వారిగా వివరమిది)

1. నూత్న దంపతులు విజయ్ - సరిత లతో మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతమ్మ

2. అతిథుల్లో అతి ముఖ్యులు - మెక్‌డోవెల్స్ అధిపతి విజయ్ మాల్యా, రక్షణ మంత్రి శరద్ పవార్, ఆయన సతీమణి.

3. కళ్యాణమహోత్సవానికి తరలి వస్తున్న కార్ల బారు.

4. ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డిని స్వాగతిస్తున్న సుబ్బరామిరెడ్డి ; వెనుక రెవిన్యూ మంత్రి రవీంద్ర రెడ్డి.


# చిత్తరువు గొల్పే కళ్యాణోత్సవ చిత్రాలు













5. స్వర్గాధిపతి సభామండపమైనా ఇంత కన్నుల పండువగా శోభాయమానంగా వుంటుందంటారా ?

6. రాజశేఖర్, చిరంజీవి.

7. అహూతులను సాదరంగా ఆహ్వానం పలుకుతున్న సోదర కనిష్ఠుడు శ్రీనివాసులు రెడ్డి ; టి.టి.డి. ఛైర్మన్ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి.




Printed at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore: